This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

**22T(A)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 నిముషాలు, జవాబులు వ్రాయడానికి 2.30 గం.లు కేటాయించబడింది.
2. **పార్టు–A** ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు వ్రాయాలి.
3. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చు.
4. **Map** మరియు **పార్టు–B** (బిట్ పేపర్) లను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

---

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 30***

### SECTION - I

*4×1=4*

**సూచనలు :**


1. క్రింది **అన్ని** ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయుము.
2. ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

**1.** మొదటి ప్రపంచ యుద్ధానికి గల తక్షణ కారణం ఏమిటి?

**2.** ప్రస్తుత భారతదేశ ప్రభుత్వము అమలు చేస్తున్న ఏవైనా రెండు సంక్షేమ పథకాలు వ్రాయుము.

**3.** పాఠశాల మొత్తానికి ఒక రాజ్యాంగం ఏర్పాటు చెయ్యాల్సి వుంటే ఎవరెవరు అందులో భాగస్వాములు కావాలి?

**4.** క్రింది పటాన్ని పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు వ్రాయుము.




**ప్రశ్న:** భారతదేశంతో భూభాగ సరిహద్దును కలిగియుండి జపాన్ నియంత్రణలో లేని దేశం ఒకదాని పేరు వ్రాయండి.

## SECTION - II

*5×2=10*

**సూచనలు:**

1. క్రింది **అన్ని** ప్రశ్నలకు 5 లేక 6 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

**5.** ఏవేని రెండు ఆర్థిక మాంద్య ప్రభావాలను వ్రాయండి.

**6.** క్రింది పేరాను చదివి మీ సొంత మాటలలో వ్యాఖ్యానించండి.

ప్రాథమిక విద్యకు, ప్రజారోగ్యానికి తక్కువ ప్రాధాన్యతను ఇవ్వటం పెద్ద లోపం అని నిస్సందేహంగా పేర్కొనవచ్చు. ఇది భారతదేశాన్ని చాలాకాలం పాటు పీడిస్తూ ఉంటుంది. ఇదే సమయంలో నూతన శకాన్ని ఆరంభించిన చైనా, కొరియా భారతదేశంతో పోలిస్తే ఈ రెండు అంశాల్లో ఎంతో ప్రగతిని సాధించాయి.

**7.** క్రింది పేరాను చదవండి.

భూమి ఎవరికి కేటాయింపబడి లేదు. ఎవరికీ బహుమతిగా కట్టబెట్టలేదు. తమ హృదయాలలో దాన్ని జయించగల సాహసం, దాన్ని కాపాడుకోగల బలం, దాన్ని దున్నగల శ్రమ, చేయగల ప్రజలకు దేవుడు దానిని ఉద్దేశించాడు. బలమైన జాతి తన జనాభాకి తగినట్టు సరిహద్దులను విస్తరించుకుంటుంది.

**ప్రశ్న :** బలం, శక్తి ఉన్న వాళ్ళకే ఈ ప్రపంచం చెందాలనే అభిప్రాయంపై వ్యాఖ్య రాయండి.

8. క్రింది రాజకీయ పార్టీలను "జాతీయ, ప్రాంతీయ" పార్టీలుగా వర్గీకరించండి.

బి.జె.పి., వై.యస్.ఆర్.-సి.పి., టి.డి.పి., సి.పి.యమ్., సి.పి.ఐ., డి.యమ్.కె., కాంగ్రెస్-ఐ, ఎ.జి.పి.

| జాతీయ పార్టీలు | ప్రాంతీయ పార్టీలు |
|---|---|
| | |

9. ప్రస్తుత భారత్-పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలను సమీక్షించండి.

## SECTION - III

*4×4=16*

**సూచనలు:** 1. క్రింది **అన్ని** ప్రశ్నలకు 10 లేదా 12 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

10. (A) భారతదేశ విభజన వలన సంభవించిన పరిణామాలు వ్రాయండి.

**(లేదా)**

(B) సమాఖ్య, ఏకకేంద్ర విధానాల మధ్య భేదాలు వ్రాయండి.

11. (A) వియత్నాం జాతీయ ఉద్యమంలో పాఠశాల విద్య పాత్రను వివరింపుము.

**(లేదా)**

(B) తీవ్ర ఆర్థిక మాంద్యంకు గురి కాకుండా ఉండటానికి రష్యా దేశం అనుసరించిన సంస్కరణలు, పద్ధతులు ఏ విధంగా ఉపయోగ పడ్డాయో వ్రాయండి.

12. (A) క్రింది పట్టికను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

| **క్ర.సం.** | **విషయం** | **సంబంధిత వ్యక్తి** | **సంవత్సరాలు** |
|---|---|---|---|
| 1. | అలీనోద్యమము | నెహ్రూ | 1955-1961 |
| 2. | హరిత విప్లవం | M.S. స్వామినాథన్ | 1964-1967 |
| 3. | అత్యవసర పరిస్థితి | ఇందిరా గాంధీ | 1975-1977 |
| 4. | ప్రణాళికలు | నెహ్రూ | 1951 |
| 5. | పంచశీల | నెహ్రూ | 1954 |

(*i*) పంచశీల ఒప్పందంపై సంతకాలు చేసిన రెండు దేశాలు ఏవి?

(*ii*) భారతదేశంలో ప్రణాళికలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి?

(*iii*) అత్యవసర పరిస్థితిని విధించిన ప్రధానమంత్రి ఎవరు?

(*iv*) హరిత విప్లవం అనగా నేమి?

**(లేదా)**

**(B)** క్రింది సమాచారంను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

| క్ర. సం. | రాష్ట్రము పేరు | ఏర్పడిన తేది | రాజధాని | ముఖ్య అంశాలు |
|---|---|---|---|---|
| 1 | జార్ఖండ్ | 15 నవంబర్ 2000 | రాంచీ | భారతదేశ మొత్తం ఖనిజ సంపదలో 40% ఈ రాష్ట్రంలో వున్నాయి. |
| 2 | ఉత్తరాఖండ్ | 9 నవంబర్ 2000 | డెహ్రాడూన్ | సంస్కృతంను ఒక అధికార భాషగా ఉపయోగిస్తున్నారు. |
| 3 | ఛత్తీస్‌గఢ్ | 1 నవంబర్ 2000 | రాయపూర్ | దేశం మొత్తం ఇనుము ఉత్పత్తిలో 15% ఈ రాష్ట్రంలో ఉత్పత్తి |

(*i*) ఏ రాష్ట్రం నుండి జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడింది?

(*ii*) ఉత్తరాఖండ్ రాష్ట్రము యొక్క ఒక ప్రత్యేకతను తెల్పండి.

(*iii*) నవంబర్ 1, 2000 సం॥లో ఏర్పడిన రాష్ట్రము ఏది?

(*iv*) మధ్యప్రదేశ్ నుండి వేరుబడిన రాష్ట్రమేది?

**13.** **(A)** మీకు యివ్వబడిన ప్రపంచ పటంలో క్రింది దేశాలను గుర్తించండి.

1. చైనా
2. జర్మనీ
3. ఇటలీ రాజధాని
4. రష్యా

**(లేదా)**

**(B)** 1. ఇంగ్లాండ్

2. వియత్నాం

3. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం గల నగరం

4. ఫ్రాన్స్

This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

**22T(B)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**గమనిక :** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి **Part-B** ప్రశ్నపత్రాన్ని **Part-A** జవాబు పత్రానికి జత చేయుము.

---

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 10***

**సూచనలు:**

1. సరియైన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒక దానిని, CAPITAL LETTERS ద్వారా గుర్తించుము.
2. ప్రతి ప్రశ్నకు $1/2$ మార్కు కేటాయించడమైనది.
3. కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.
4. **అన్ని** ప్రశ్నలకు సమాధానము ఇవ్వవలెను.

## SECTION - IV

**సూచనలు :**

*(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు ½ మార్కు. *20×½=10*

**14.** గొప్ప ఆర్థిక మాంద్యం ప్రారంభమైన సంవత్సరం .......... [ ]

(A) 1927

(B) 1929

(C) 1921

(D) 1939

**15.** డాంజింగ్ రేవు ఏ దేశమునకు చెందినది? [ ]

(A) జర్మనీ (B) పోలాండ్

(C) డెన్మార్క్ (D) బెల్జియం

16. ''ఎనేబ్లింగ్ చట్టము'' ద్వారా జర్మనీకి ఛాన్సలర్ అయిన వ్యక్తి .......... [ ]

(A) లెనిన్ (B) హిట్లర్

(C) ముస్సోలిని (D) స్టాలిన్

17. హిట్లర్ రచించిన ముఖ్య పుస్తకం పేరు .......... [ ]

(A) ఏనిమల్ ఫారం (B) ప్రైజ్-ఆఫ్-పాలీ

(C) మైన్‌కాంఫ్ (D) టెంపస్ట్

18. ''నైజీరియా యువ ఉద్యమము'' (NYM) స్థాపకులు .......... [ ]

(A) అజ్‌కివే (B) మావో

(C) చాంగ్-షేక్ (D) హోచీమిన్

19. చైనాలో చారిత్రక ''లాంగ్ మార్చ్'' ను నిర్వహించిన వారు .......... [ ]

(A) మావో (B) సన్-యెట్-సేన్

(C) చియాంగ్ కైషెక్ (D) పై వారందరూ

20. క్రింది వర్గానికి చెందిన ప్రజలలో ఎవరు సమాచారం పొందుటకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరము లేదు? [ ]

(A) దారిద్ర్యరేఖకు ఎగువున ఉన్నవారు (B) దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారు

(C) ప్రభుత్వ ఉద్యోగస్తులు (D) రాజకీయ నాయకులు

21. ప్రస్తుత ప్రధాన ఎన్నికల కమీషనర్ .......... [ ]

(A) నసీమ్ జైదీ (B) V.S. సంపత్

(C) T.N. శేషన్ (D) H.S. బ్రహ్మ

22. ముసాయిదా రాజ్యాంగంలో యున్న అధికరణలు మరియు షెడ్యూళ్ళ సంఖ్య .......... [ ]

(A) 315 అధికరణలు, 8 షెడ్యూల్స్

(B) 440 అధికరణలు, 12 షెడ్యూల్స్

(C) 215 అధికరణలు, 4 షెడ్యూల్స్

(D) 210 అధికరణలు, 8 షెడ్యూల్స్

**23.** భారత సమాఖ్య అధిపతి .......... [ ]

(A) రాష్ట్రపతి (B) ఉపరాష్ట్రపతి

(C) ప్రధాన న్యాయమూర్తి (D) ప్రధానమంత్రి

**24.** 'గరీబి హటావో' నినాదానిచ్చినది .......... [ ]

(A) జవహర్‌లాల్ నెహ్రూ (B) ఇందిరా గాంధీ

(C) రాజీవ్ గాంధీ (D) నరేంద్ర మోడి

**25.** మొదటి పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యత సంతరించుకున్న రంగం .......... [ ]

(A) వ్యవసాయము (B) పరిశ్రమలు

(C) విద్యుచ్ఛక్తి (D) రవాణా

**26.** భారతదేశం లౌకిక రాజ్యం, ఎందుకనగా .......... [ ]

(A) రాజ్యమతం అంటూ లేదు.

(B) పౌరుడు ఏ మతాన్నైనా అవలంబించి అనుసరించవచ్చు.

(C) పౌరుల మధ్య మత వివక్షత లేదు.

(D) పైవన్నీ

**27.** క్రింది వాటిలో సరియైనది. [ ]

(A) AGP రాజకీయ పార్టీ అసోంలో ప్రారంభమైంది.

(B) DMK పార్టీ కేరళలో హిందీ వ్యతిరేక ఉద్యమం ప్రారంభించింది.

(C) 'ఆపరేషన్ బ్లూ స్టార్' బంగ్లాదేశ్‌లో ప్రారంభమయ్యింది.

(D) P.V. నరసింహారావు భారతదేశపు మొదటి ఉప రాష్ట్రపతి.

**28.** క్రింది వాటిలో సరికానిది. [ ]

(A) నర్మదా బచావో ఆందోళన్ పెద్ద ఆనకట్టలకు వ్యతిరేకం.

(B) మైరాపైబీ అనగా కాగడాలు పట్టుకున్నవారు అని అర్థం.

(C) 'గ్రీన్ పీస్' అనగా అమెరికా, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం.

(D) సారా వ్యతిరేక ఉద్యమం నెల్లూరులో మహిళలతో ప్రారంభమయ్యింది.

**29.** మూడవ ప్రపంచ దేశాల కూటమి .......... [ ]

(A) వార్సా (B) నాటో (NATO)

(C) సీటో (SEATO) (D) నామ్ (NAM)

**30.** సూయజ్ కాలువను జాతీయం చేసిన వారు .......... [ ]

(A) నాజర్ (B) యాసర్

(C) సద్దాం (D) మార్షల్ టిటో

**31.** ''గ్లాస్‌నోస్త్, పెరిస్త్రోయికా'' అనునవి [ ]


(A) రష్యా అధ్యక్షుల పేర్లు.

(B) రష్యాలోని పట్టణాలు.

(C) గోర్బచేవ్ ప్రవేశపెట్టిన సంస్కరణలు.

(D) రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఉపయోగించిన అణుబాంబులు.

క్రింది పటంను గమనించి, క్రింది **32** మరియు **33** ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.




**32.** పై పటములో 'B' తో సూచించిన ప్రాంతంలో వుండే నైజీరియన్ తెగ ఏది? [ ]

(A) హూసా (B) పులానీ

(C) యొరుబా (D) ఈబో

**33.** ఈబో జాతి తెగ ప్రజలు నివసించే ప్రాంతంను సూచించే అక్షరం .......... [ ]

(A) B (B) A

(C) C (D) పైవన్నీ